మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శుక్రవారం FRIDAY 15.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 140 ‖ వెల (Price) రూ.6.50 | కార్తిక పౌర్ణమి

శుక్రవారం, సూర్యోదయం: 6-21, సూర్యాస్తమయం: 5-40. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం తిథి: పౌర్ణమి రాత్రి 2-58 వరకు. నక్షత్రం: భరణి రాత్రి 9-55 వరకు. వర్జ్యం: ఉదయం 9-06 నుంచి ఉదయం 10-32 వరకు. రాహుకాలం: ఉదయం 10-35 నుంచి పగలు 12-00 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-37 నుంచి ఉదయం 9-22 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-23 నుంచి పగలు 1-08 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-38 నుంచి రాత్రి 7-04 వరకు. గురునానక్ జయంతి.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline









గురువారం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి.. తమ ఆవేదనను, పోలీసుల దాష్టీకాన్ని వివరిస్తూ భావోద్వేగానికి లోనైన లగచర్ల ఫార్మా బాధిత కుటుంబాల మహిళలు

# సంపినా భూములియ్యం

## మా భూమి కోసమే పోరాటం.. మా వెనుక ఎవరూ లేరు

## కడుపుమండి మేం తిరగబడ్డం.. లగచర్ల బాధితుల ఆవేదన



మాకున్న ఆధారమే భూమి. దాన్నే తీసుకుంటే ఎట్ల బతకాలె. అర్ధరాత్రి పోలీసోళ్లు ఇంటిపై దాడి చేసిండ్రు. నా భర్త షక్రునాయక్‌ను పట్టుకుపోయిండ్రు. మొన్న ఆఫీసర్లు వచ్చి భూములు రాసివ్వాలని అడిగిండ్రు. ఉన్న భూమిని మీకిస్తే మేమెక్కడికి పోవాలె? మేము ఎవరిపైనా దాడి చేయలేదు. తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెడుతున్నరు.

- రత్నబాయి, లగచర్ల

### ఇంచు జాగ కూడా వదులుకోం

- మా ఇండ్ల చుట్టూ తిరుపతిరెడ్డి తిర్గుతున్నడు
- భూముల్ని గుంజుకునేందుకే వాళ్లు వచ్చిండ్రు
- అధికారులతో మేం కొట్లాడినం.. కొట్టలేదు..
- గొడవలో లేని వారినీ పట్టుకుపోయిండ్రు
- సంతకాలు చేయాలని బలవంతపెడ్తున్నరు
- లగచర్ల రైతు కుటుంబాలు కన్నీటిపర్యంతం
- బాధితుల గోడు విని కేటీఆర్ భావోద్వేగం
- అండగా ఉంటామని బాధితులకు హామీ

హైదరాబాద్/ఖైరతాబాద్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): 'మీ ఫార్మా కంపెనీ వద్దు.. డెవలప్‌మెంటూ వద్దు.. జీవనాధారమైన భూములు లాక్కొని అభివృద్ధి చేస్తరా? కుటుంబంతో ఎక్కడికి పోవాలి? ఎలా బతకాలి? మమ్మల్ని సంపినా మా భూములియ్యం. ఇంచుభూమిని కూడా వదులుకోం' అని లగచర్లతోపాటు సమీపంలోని పెద్చెర్లగడ్డ తండా, ఆర్బీ తండా బాధిత రైతు కుటుంబాలు స్పష్టంచేశాయి. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం సాయంత్రం మీడియాకు తమకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించాయి. అనంతరం నేరుగా తెలంగాణ భవన్‌కు చేరుకొని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు బాధిత మహిళలు తమ గోడు వెళ్లబోసుకున్నారు. లగచర్ల నుంచి వచ్చిన బాధితులతోనే ఆయన

› 7వ పేజీలో

# అది పోలీసులు అల్లిన కట్టుకథ!

"నేను పోలీసులకు ఎలాంటి వాంగ్మూలమూ ఇవ్వలేదు



- కేటీఆర్ సూచనలు ఉన్నాయని చెప్పాననడం పచ్చి అబద్ధం
- వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని న్యాయం చేయండి
- కొడంగల్ మేజిస్ట్రేట్‌కు మాజీ ఎమ్మెల్యే పట్నం వినతి
- చర్లపల్లి జైల్లో న్యాయవాదులకు అఫిడవిట్ అందజేత

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, నవంబరు 14 (నమస్తే తెలంగాణ): వికారాబాద్ జిల్లా లగచర్లలో ఫార్మా రైతుల తిరుగుబాటు ఘటనలో పోలీసులు తనపై చేసిన ఆరోపణలన్నీ అవాస్తవమని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. తాను పోలీసులకు ఎలాంటి వాంగ్మూలం ఇవ్వలేదని, రిమాండు రిపోర్టులో పేర్కొన్న ఆరోపణలన్నింటితో

› 2వ పేజీలో

## ప్రభుత్వ కుట్రతోనే కేసు

- లగచర్ల ఘటనతో నాకు సంబంధం లేదు
- ఏకపక్షంగా మేజిస్ట్రేట్ కోర్టు ఉత్తర్వులు
- సుప్రీం మార్గదర్శకాలను పట్టించుకోలేదు
- కేసు కొట్టేయండి.. రిమాండ్‌పై స్టే విధించండి
- హైకోర్టులో పట్నం నరేందర్‌రెడ్డి పిటిషన్ › 2



## లగచర్ల ఘటనను బీఆర్ఎస్‌పైకి నెట్టే కుట్ర

పరిగి సబ్ జైలు వద్ద రైతు కుటుంబాలకు సబిత పరామర్శ › 3

# ప్రశ్నిస్తే కేసులు పెడ్తరా?

- దళిత, గిరిజనుల భూమి గుంజుకోవడమే ప్రజాపాలనా?
- మహిళలను తొక్కుకుంటూ పోవుడు ప్రజాస్వామ్యమా?
- తెలంగాణలో ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన కనిపిస్తున్నది
- కుట్ర పూరితంగా కేసు పెట్టి పట్నంను జైలుకు పంపిండ్రు
- రిమాండ్ రిపోర్ట్‌లో ఏంరాసిండ్రో కూడా పట్నంకు తెల్వదు
- కొడంగల్ నుంచే సర్కారుపై ప్రజల తిరుగుబాటు మొదలైంది
- రేవంత్‌ను గద్దె దించేదాకా నిద్రపోం: మాజీమంత్రి హరీశ్
- చర్లపల్లి జైల్లో పట్నంతో బీఆర్ఎస్ నాయకుల ములాఖత్
- ఏడాదిలోనే ప్రజావిశ్వాసం కోల్పోయిన రేవంత్ సర్కార్
- అవసరమైతే జైల్ భరోకు రెడీ: బీఆర్ఎస్ నేతల హెచ్చరిక



జైల్లో పట్నంను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, పల్లా తదితరులు

# తెలంగాణ ప్రజల కోసం వందసార్లయినా జైలుకెళ్తా

గొంతులేని వారికి గొంతుక అయినందుకు, రైతుల పక్షాన నిలబడ్డందుకు నన్ను అరెస్టు చేస్తానంటే చేసుకోండి..



- ప్రజలు, రైతుల కోసం అన్నింటికీ సిద్ధంగా ఉన్నా..
- తలెత్తుకొని గర్వంగా జైల్లోకి నడుచుకుంటూ వెళ్తా
- నాడు తెలంగాణ ఉద్యమంలో జైలుకు పోయినోడిని
- 50 లక్షల లంచం డబ్బుతో దొరికిన దొంగ రేవంత్
- ఆయనకు ప్రజాపోరాటాలు కుట్రగానే కనిపిస్తయ్
- భూములు కోల్పోతున్న రైతులు ప్రశ్నిస్తే కుట్రనా?
- ఎస్పీ దగ్గరుండి బాధితులను కొట్టించడం దారుణం
- ఇది ప్రజల నుంచి ప్రభుత్వానికి ఎదురైన భంగపాటు
- ప్రజావ్యతిరేకత నుంచి డైవర్ట్ చేసేందుకే కేసుల కుట్ర
- మాకే వణుకుతున్నవ్.. కేసీఆర్ వస్తే తట్టుకోగలవా?
- 'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో కేటీఆర్

పేద రైతన్నల పక్షాన నిలబడినందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నన్ను అరెస్టు చేస్తానంటే చేసుకోవచ్చు. తెలంగాణ రైతన్నల పక్షాన నిలబడి, తలెత్తుకొని గర్వంగా జైల్లోకి నడుచుకుంటూ వెళ్తా. ఒక్కసారి కాదు తెలంగాణ ప్రజల కోసం వందసార్లు అయినా జైలుకెళ్తా.

లగచర్ల ఘటనలో బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేసి కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలు 21 మందిని చిత్రహింసలకు గురిచేశారు. స్థానిక ఎస్పీ దగ్గరుండి రైతులను కొట్టించారు. రైతులను పరామర్శించేందుకు వెళ్లిన మా పార్టీ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో రైతులు తమ ఆవేదన చెప్పుకొని ఏడ్చారు. రైతులు సరిగ్గా నడవలేకపోతున్నారు. – కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నాడు జైలుకు వెళ్లానని, నేడు రాష్ట్ర ప్రజల కోసం వందసార్లు జైలుకు వెళ్లేందుకైనా సిద్ధమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు స్పష్టంచేశారు. గొంతులేని వారికి గొంతుక అయినందుకు, రైతన్నల పక్షాన నిలబడినందుకు అరెస్టు చేస్తామంటే చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. తెలంగాణ రైతన్నల పక్షాన నిలబడి, తలెత్తుకొని గర్వంగా జైల్లోకి నడుచుకుంటూ వెళ్తానని చెప్పారు. తెలంగాణ ప్రజల కోసం అన్నింటికీ సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అక్రమ అరెస్టులతో నోరు మూయించాలనుకోవడం రేవంత్‌రెడ్డి మూర్ఖత్వమని, ప్రజల పక్షాన, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడంలో

› 2వ పేజీలో

- ధాన్యం కొనాలని రైతుల రాస్తారోకో




నిర్మల్ జిల్లా కుంటాల మండలం అల్లి క్రాస్ రోడ్డు వద్ద ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ గురువారం రైతులు రాస్తారోకో నిర్వహించారు. నిర్మల్-భైంసా రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. 2 గంటలపాటు రోడ్డుపైనే కూర్చొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. -కుంటాల



కర్ణాటక సర్కారు

## మరో బాదుడు!

త్వరలో నీటి బిల్లులపై హరిత సుంకం! › 11



# రేవంత్‌ది 'ఎఫ్-3' ఫార్ములా!



- తెలంగాణ సంపదను తన వారికి దోచిపెడ్తున్న రేవంత్
- సుంకిశాల, మూసీ, అమృత్, మాక్స్‌బీన్.. అన్నీ అంతే!
- రేవంత్ ఆర్థిక బంధాల్లో అనుమానాలు, అక్రమాలెన్నో
- అల్లుడి కోసమే ఫార్మా.. ఆధారాలతోనే కేటీఆర్ వెల్లడి
- అవినీతిని బయటపెడ్తున్నాడనే ఆయనపై సీఎం కుట్ర
- 'కేటీఆర్ ఫోబియా'తో హడలిపోతున్న రేవంత్‌రెడ్డి
- అందుకే ప్రతీకారంతో అక్రమ కేసులకు ప్రయత్నాలు
- బీఆర్ఎస్ నేతలు క్రిశాంక్, పుట్టా విష్ణువర్ధన్‌రెడ్డి ధ్వజం

**ఫ్యామిలీ-ఫ్రెండ్స్-ఫ్రాడ్‌స్టర్స్**

హైదరాబాద్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సంపదను కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఎఫ్‌త్రీ ఫార్ములాను అనుసరిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు మన్నె క్రిశాంక్, పుట్టా విష్ణువర్ధన్‌రెడ్డి ఆరోపించారు. ఫ్రెండ్స్, ఫ్యామిలీ అండ్ ఫ్రాడ్‌స్టర్స్.. ఈ మూడు ఎఫ్‌లకు మేలు చేయడమే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి పాలన సాగుతున్నదని మండిపడ్డారు. నాడు ఈస్ట్ ఇండియా కంపెనీ అని తిట్టిపోసిన మేఘా కంపెనీకి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘవ కంపెనీకి కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అప్పగించడం, తన

› 10వ పేజీలో

## గ్రూప్-4 ఫలితాలు విడుదల

- 8,084 అభ్యర్థులతో ప్రొవిజనల్ జాబితా
- 96 పోస్టులను భర్తీ చేయకుండా పెండింగ్ › 12

## ప్రైవేటు టీచర్లకు అనుభవం లేదు

ప్రభుత్వ ఉపాధ్యాయులతో పోల్చితే వారికి చదువు తక్కువ

ప్రైవేటు స్కూళ్లో చేర్చడమే ప్రతిష్ఠగా తల్లిదండ్రులు భావిస్తున్నారు

వర్సిటీలు గంజాయికి బానిసలయ్యాయి: సీఎం రేవంత్ › 8

## సర్వే సర్వం తప్పులమయం

- ఇండ్లకు ఇండ్లే మినహాయింపు
- అర్బన్ ఏరియాల్లో అంతంతే
- అరకొరగానే సమాచార సేకరణ
- పార్ట్-2 ప్రశ్నలకైతే మరీ దారుణం

› 12

## ఇద్దరు యువ రైతుల ఆత్మహత్య

- పంటల సాగుతో 4-6 లక్షల వరకు అప్పులు
- రైతుభరోసా లేక.. పెట్టుబడి రాక మనస్తాపం
- నిర్మల్, వరంగల్‌లో ఇద్దరి బలవన్మరణం › 10

# రైతుభరోసా ఎప్పుడిస్తరు?

మంత్రి జూపల్లిని ప్రశ్నించిన రైతు.. సమాధానం దాటవేసిన మంత్రి

డిచ్‌పల్లి, నవంబర్ 14: రైతు భరోసా ఎప్పుడిస్తారని ఓ రైతు మంత్రి జూపల్లి కృష్ణారావును ప్రశ్నించాడు. సమాధానం చెప్పకుండా ఆయన ఆ అంశాన్ని దాటవేశారు. గురువారం నిజామాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి జూపల్లి.. డిచ్‌పల్లి, ఆర్మూర్, ఎడపల్లి మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అయితే, డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతులతో మాట్లాడారు. ఏమైనా ఇబ్బందులున్నాయా..? అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఊహించని రీతిలో జూపల్లికి ఓ ప్రశ్న ఎదురైంది. 'రైతు భరోసా ఎప్పుడు ఇస్తారు..?' అని రైతు పవన్ మంత్రిని ప్రశ్నించారు. సరిగా స్పందించని మంత్రి.. ఇక్కడికి వచ్చింది కేవలం రైతుల సమస్యలు తెలుసుకోవడానికేనని, రాజకీయాలు మాట్లాడవద్దని సమాధానం దాటవేశారు. దీంతో సదరు రైతు మౌనంగా ఉండిపోయాడు.

## రుణమాఫీ చేసేదుందా?

- మానుకోట ఎమ్మెల్యేను నిలదీసిన మహిళా రైతు
- రామన్నగూడెం కొనుగోలు కేంద్రం ప్రారంభంలో ఘటన › 10

డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లిలో రైతుభరోసా ఎప్పుడిస్తారని ప్రశ్నించిన రైతు పవన్‌తో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

